ఇన్‌కమ్ టాక్స్ కమీషనర్, యు.పి

1950
మే, 26.

వెర్సస్

గప్పూమల్ కన్హయ్య లాల్

[సైయిద్ ఫజ్ల్ అలీ, పతంజలి శాస్త్రి, మెహర్ చంద్ మహాజన్ మరియు ముఖర్జీ న్యాయమూర్తులు]

భారతీయ ఆదాయపు పన్ను చట్టం (1922 సం. యొక్క 11 వ చట్టం ), సె.9 (1) (iv)—— ఆస్తి నుండి ఆదాయం – వార్షిక విలువ యొక్క గణన –" మూలధన ఛార్జీలు కాని వార్షిక ఛార్జీల తగ్గింపు "——మున్సిపల్ ఇంటి –పన్ను మరియు నీటిపన్ను––తగ్గించదగినదా––ఏటువంటి స్వభావము –– యూ.పి మున్సిపాలిటీల చట్టం ( 1916 సం. యొక్క 2 వ చట్టం), సెక్షన్ 128 , 149 ,177.

యునైటడ్ ప్రొవెంసెస్ పు రపాలక సంఘాల చట్టం 1916 లొని సె 128 ప్రకారం , అలహాబాద్ మున్సిపల్ భోర్డ్ విది0చిన ఇంటి పన్ను మొత్తం మరియు నీటి పన్ను మొత్తం ను ఆ ఇంటి యజమాని అద్దెధారు హొదాలో సదరు చట్టం లోని సె 149 ప్రకార0 చెల్లించిన , సదరు మొత్తం మూలధన ఛార్జీలుగా కాకుండా వార్షిక ఛార్జీలు గా , భారతీయ ఆదాయపు పన్ను చట్టం 1992 సె 9 (1) ( iv) గా పరిగనించి, సదరు మొత్తంను విశ్వసనీయ వార్షిక విలువ నుండి ఆదాయపు పన్ను చట్టం సె 9 (1) మరియు (2) ప్రకారం తీసివేయవలెను.

అలహాబాద్ హైకోర్టు తీర్పును సమర్థించినది న్యూ పీస్‌గూడ్స్ బజార్ కో, లిమిటెడ్ v. కమీషనర్ ఆఫ్ ఆదాయపు పన్ను, బొంబాయి ([1950] **యెస్.సి.అర్** 553) అనుసరించినది.

(1) ఐ.ఎల్.అర్. 1943 బొ0బాయ్. 628.
ఈఅప్పీలు అలహాబాద్ హైకోర్టు నుండి వచ్చినధి. (1949 సం. 6 వ నెంబరు సివిల్ అప్పీలు) 1944 ఆగష్టు నెల సంవత్సరం 31వ తేదీనఅలహాబాద్ హైకోర్టు [సి.జె ఇక్బల్ అహ్మద్ మరియు న్యాయమూర్తి అల్ల్సోప్] 1922 ఆధాయపు పన్ను చట్టం లోని సెక్షన్ 66 క్రింద నివేదినించిన రిఫరెన్సు. కేసు వివరాలు తీర్పులో పేర్కొనబడ్డాయి.

యసి సెతల్వాద్, భారతదేశ అటార్నీ–జనరల్ (హెచ్.జే ఉమ్రిగర్, అతనితో), అప్పీలుదారు తరపున.

గోపీ నాథ్ కుంజ్రు (కేబి అస్థాన, అతనితో), ప్రతివాది తరపున.

1950 మే, 26 కోర్టు తీర్పును వెలువరించినది

న్యాయమూర్తి మెహర్ చంద్ మహాజన్ –

ఈ అప్పీలు అలహాబాద్ హైకోర్టు వారు తేదీ 31-08-1944 న యిచ్చిన తీర్పు పైని రాగా, యీ అప్పీలులో లేవనెత్తిన అంశములు , సివిల్ అప్పీలు 66/1949 లో అంశములు ఒక విధముగానున్నది. భారత ఆదాయం పన్ను చట్టం సెక్షన్ 66(1) ననుసరించి , ఆదాయం పన్ను అప్పిలేటు ట్రిబునలు నాలుగు ప్రశ్నలును అలహాబాద్ హైకోర్టు నివేదించినది. ఈ ప్రశ్నలు 1939-40 అసైన్మెంట్ సంవత్సరమునకు సంబందించినని. సదరు ప్రశ్నలలో రెండు ప్రశ్నలను హై కోర్టు సమర్ధించగా , రెండు ప్రశ్నలను తిరస్కరించినది. సమర్ధించిన రెండు ప్రశ్నలు పై వచ్చిన అప్పీలులో ఈ క్రింది విధముగా వివరయివ్వబడినది.

"1916 యునైటెడ్ ప్రోవిన్సులు మున్సిపాలిటీ చట్టం , సెక్షన్ 128 , సబ్ సెక్షన్ (1) , క్లాజు ( i) మరియు ( X) కు సంబంధించి వరుస క్రమంగా(1) ఇంటి పన్ను మొత్తం (2) నీటి పన్ను మొత్తం అలహాబాద్ మున్సిపల్ బోర్డు వారువిధించగా , సెక్షన్ 149 ప్రకారం యజమాని అద్దెదారు హోదాలో చెల్లించగా, ఈ మొత్తములు వార్షిక చార్జి అవుతుందని, సబ్ సెక్షన్ 1, క్లాజు (iv) ననుసరించి, సంబందిత ఆస్తి యొక్క మూలధనం చార్జి క్రిందకు రాదని , సెక్షన్ 9 , సబ్ క్లాజులు 1 మరియు 2 ప్రకారం నిర్ణయించబడిన ఆస్తి యొక్క విశ్వసనీయమైన వార్షిక విలువ నుండి , సదరు పన్ను మొత్తములు భత్యం ఖర్చులు క్రింద మినహాయింపుచెయొచ్చా"

1916 యునైటెడ్ ప్రావిన్స్ మునిసిపాలిటీల చట్టం ప్రకారం , మున్సిపాలిటీ వారు , తన పరిది మొత్తంలో గాని , ఏ భాగములో గాని ఉన్నటువంటి బిల్డింగుల వార్షిక విలువ అమారను లేక వార్షిక విలువల భూమి మీదను లేక రెండింటి పైని మరియు వార్షిక విలువల బిల్డింగుల నీటి పన్ను లేక వార్షిక విలువల భూమి పై నీటి పన్ను లేక రెండింటి పైని , పన్ను విధించ వచ్చును. ఇటువంటి పన్ను వార్షిక విలువల బిల్డింగుల పైని గాని , భూమి పైని గాని లేక రెండింటి పైని ఆస్తి అంచనా చేసి అనుభవం దారుపై విధించబడును. మరియు అతను బిల్డింగు యజమాని లేక భూముల యజమాని లేక బిల్డింగుల ఆస్తి లేక ప్రభువు నుండి కాలువు పైన అద్దెకు ఉన్నవారు గాని లేక బోర్డు నుండిగాని , లేక వేరే ఇతరుల దగ్గర బిల్డింగు అద్దెకు తీసుకున్న వారి పైనిగాని పన్ను విధించబడును. ఇతర సంధర్భాలలో ఆస్తి అద్దెకిచ్చినచో ,

అద్దెకు ఇచ్చిన వారిపై పన్ను విధించును. (సెక్షన్ 149). సెక్షన్ (7) ప్రకారం భవనముల వార్షిక విలువల పైని గాని , భూములపైని గాని లేక రెండింటి పైనిగాని విధించి , ప్రభువు రావలసిన పన్నులు వసూలుకు అట్టి భవనాలు లేక భూముపై మొదటి చార్జి ఉండును.

అందుచేతను స్పష్టతలిచ్చినదేమంటే యునైటెడ్ ప్రొవిన్సుల చట్టంలో పన్నులు విధించుటకున్న నిబంధనలు వాస్తవంగా, సివిల్ అప్పీలు 66/1949 లో చర్చించిన బాంబె చట్ట నిబంధనలు ఒకే పోలిక (ఒకే విధంగా) యున్నది. ఆ అప్పీలులో వివరింపబడిన కారణాలు , దానిలో ఇవ్వబడిన వర్ణయంచేతను , ఈ అప్పీలు ఖర్చులతో కొట్టి వేయబడినది. మరియు అలహాబాద్ హై కోర్టు వారు , ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానం ఇచ్చారని మేము భావించుచున్నము.

అప్పీల్ కొట్టివేయబడింది.

అప్పీలుదారుకు ఏజెంట్: పి ఏ మెహతా.

ప్రతివాదికి ఏజెంట్: ఎస్పీ వర్మ.